అమృత్ కిరణ్ కథలపోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# బొమ్మా - బొరుసు

-సిహెచ్. కామేశ్వరి

అదృష్ట దురదృష్టాలు 'బొమ్మా బొరుసు' లాంటివి అని ఓ రచయిత అన్నారు. ఏ క్షణంలో అదృష్టం తన్నుకు వస్తుందో... ఏ సెకనులో దురదృష్టం మనల్ని వెన్నాడదో, ఆ టైమే అందరికీ కాలంలో కలిసి వస్తుంది అంటే ఏమిటో అనుకున్నాను.

కానీ రాఘవరావుకింకా నమ్మశక్యం కావటంలేదు. ఒక రెండు వారాల్లో తన జాతకం తిరగబడి, అదృష్టం వరించడం, తనకి తోడ్పడిన చీఫ్ ఆఫీసర్ జగన్నాథం సస్పెండయ్యి దురదృష్టవంతుడవటం చాలా వింతగా అన్పిస్తోంది.

పెద్దలన్నట్లు తననిపట్టి పీడించిన 'శని' జగన్నాథానికి తగులు కొన్నాడా! ఏమో! రాఘవరావు మనస్సులో పదిహేను రోజుల క్రిందట తమ ఇంటి పరిస్థితులు గుర్తుకు వచ్చాయి.

ఆ రోజు తాను మాసిన గెడ్డంతో చిరిగిన బనీను, లుంగీతో మంచానికి అడ్డంపడి పెట్టెలోని ఆఖరి సిగరెట్ కాలుస్తున్నాడు.

ఖాళీ సిగరెట్టు పెట్టెని పరధ్యానంగా చేతిలోనే ఉంచుకున్నాడు అప్పుడే కాఫీ తీసుకొచ్చింది సావిత్రి.

గ్లాసు చేతికిస్తూ "ఏమండీ! మీరేంపట్టించుకోరా?



ఎన్నాళ్ళిలా? ఈ ఇంటిని ఎలా నడపాలో నాకర్థం కావటం లేదు. ఇంటావిడ ఇల్లు ఖాళీ చేయమని చెప్పింది. పాలవాడురెండు లీటర్లు పోయను ఒక్క లీటరే పోస్తాను' అంటున్నాడు. మీరిలా సాగిలపడితే లాభం లేదు. ఎలాగోలా అవన్నీ సెట్ చేయకపోతే ఈ సంసారం ఈదటం నా వల్ల గాదు" అని దులిపింది.

"నేను వాళ్ళతో మాట్లాడ్తానులే నువ్వు కంగారు పడకు." అని కాఫీ త్రాబోయాడు తను.

"ఏం మాట్లాడ్తారు? చేతులు నులుముకొంటూ, సంజాయిషీలు చెప్పుకోవటమేగా పరువూ, ప్రతిష్ట ఏమీ అక్కర్లేదా? మీకేం మీరు బాగానే ఉంటారు నేను తలెత్తుకు తిరగలేక పోతున్నాను. ఇప్పటికి ఎనిమిది నెలలనుండీ ఇదే భాగోతం. నా బంగారమంతా మీకే నిప్పెట్టాను. నన్నమ్మినా మీరు బాగుపడరు." అని గయ్యిగయ్యి మని అరుస్తోన్న సావిత్రిని చూసి ఆవేశం తన్నుకువచ్చింది రాఘవరావుకి.

"ఏమిటే ఇల్లెగిరేలా అరుస్తున్నావు. అంత అవమానంగా ఉంటే ఇక్కడుండటందేనికి ఫో... నీ బాబింటికి అనరిచాడు అసహనంగా.

తన అరుపులకి కళ్ళు ఒత్తేసుకొంటూ, ముక్కు ఎగబీలుస్తూ "అవును తిండి కూడా పెట్టలేని అస మర్థ లయ్యాక ప్రతీ మొగుడూ ఇదే కూస్తాడు. మీ వల్ల కాదని రాసియివ్వండి వెళ్ళిపోక పోతే అప్పుడడగండి." అని చిందులేసింది.

ఇంతలో బైటనుండి "రాఘవా - రాఘవా...", అని పిలుపు విన్పించింది.

## డాడీ సైఫ్



సైఫ్‌ఖాన్ ఇటీవలే ఒక కూతురికి తండ్రయిన సంగతి అందరికీ తెలిసిందే. 'తండ్రిగా మారడం నిజంగా అదోగొప్ప అనుభూతి' అంటున్నాడు ఈ కుర్రహీరో! అంటే కుర్రతనం పోయి పెద్ద తరహా అప్పుడే వస్తున్నట్టే ఉంది. ముందు ఆ పాపకు 'ఆయేషా' అనే పేరు పెట్టాలనుకుంటున్నట్టు చెప్పాడు సైఫ్. కానీ ఇప్పుడా పాపని 'సరా సుల్తానా' అని పిలుస్తున్నాడు. కూతురు పుట్టాక సైఫ్ సినీ కెరీర్‌లో 'లాభాలు' ఎలా ఉన్నాయో తెలియాల్సి ఉంది. అమృతా సింగ్‌ని పెళ్ళాడాక ఒక తరహా గుర్తింపు వచ్చిన సైఫ్‌కి కూతురు పుట్టుక ఎలా కలిసొస్తుందో.

-మౌర్య.

వెంటనే అరవడం మానేసి గబగబా లోపలికి వెళ్ళింది సావిత్రి.

తనుకూడా సర్దుకు కూర్చుని, వచ్చింది ప్రకాశరావేఅని గమనించి "రారా..." అని నవ్వు పులుముకొని పిలిచాడు గ్లాసు క్రింద పెడుతూ,

బితుకు బితుకుమంటూ లోపలికి వచ్చి "ఏమిటీ రాకూడని సమయంలో వచ్చానులా ఉంది?" అడిగాడు ప్రకాశరావు.

"ఆ ఏవుంది! అన్నీ సజావుగా ఉంటే ఎవరూ నోరెత్తరు కొంచెం అటూ ఇటూ అయితే ఇంతే!" అన్నాడు.

ఆయన మాట పూర్తి కాగానే, ప్రకాశరావు అందుకున్నాడు.

"అన్నట్లు నేనెందుకొచ్చానంటే, మన హెడ్డాఫీస్ నుండి రేపు చీఫ్ ఆఫీసర్ జగన్నాథం రెండు రోజులు క్యాంప్ మీద ఇక్కడికి వస్తున్నాడు.


నీకు తెలుసుగా! వాడికి 'ఎమ్.ఇ.ఎస్' గాడని పేరుంది. అదేరా! 'మనీ' ఈటింగ్ 'సర్వీస్' అని, మైండ్ ఈటింగ్ సర్వీస్ అని, ఇంకా చాలా అర్థాలున్నాయిలే! నీకు తెలీనిదేముందీ!

ఇంతకీ అసలు విషయం ఏమిటంటే ఆయనకి నీ గురించి చెప్పి నీ ప్రాబ్లమ్ సాల్వ్ చేయమని పోయినసారి నేను హెడ్డాఫీసుకి వెళ్ళినప్పుడు, రిక్వెస్టు చేశాను. 'త్వరలో, విజయవాడ క్యాంప్‌కి వస్తాను. అప్పుడు కలవమని చెప్పండి' అన్నాడు గురుడు.

ఇదిగో... ఇప్పుడు దిగపడు తున్నాడు. ఇంకా వాడినెలా సంతృప్తి పరుస్తావో నీ ఇష్టం! అన్నాడు ప్రకాశరావు.

ఆ మాటకి సంభ్రమాశ్చర్యాలలో తేలిపోయిన రాఘవరావు అంతలోనే దిగాలుగా "ఎలాగరా బాబూ! చేతిలో చిల్లిగవ్వలేదు. ఎంత ఖర్చు అవుతుందో! ఏమిటో? నువ్వేమయినా సర్దగలవా?" అడిగాడు మొహమాట పడుతూ.

ప్రకాశరావు విసుగ్గా "సరే ఆదిలోనే హంసపాదన్నట్లు భయపడితే ఎలారా? నా దగ్గరో నాల్గు వందలున్నాయి ఆ పైన మరో వెయ్యో పదిహేను వందలకో నీళ్ళొదులుకోవాల్సిందే ఖర్చులకు.




పి.వేణుగోపాల్, కార్టూనిస్ట్, మన్నెగుడెం, మం॥మేడిపల్లి, జిల్లా॥ కరీంనగర్-505 462.

మహామాట! ఆయనేమి డబ్బు రూపంలో తీసుకోడు. పటుమ్ము మోసుకుపోడు. నువ్విచ్చేదేమయినా ఉంటే, ఆయనకి ఎక్ రూపంలో ఇవ్వడం. ఆ పైన ఆయనకేది కావాలంటే, అది ఏర్పాటు చేయడమే!

సుమారు అంతా కలిపి అయిదువేలు అనుకోవచ్చు. గురువుగారు మహా విలాసప్రియుడు, అన్ని లక్షణా లున్నాయి. మహానుభావుడికి" అన్నాడు ప్రకాశరావు నవ్వుతూ.

ప్రకాశరావు మాటలకి గుండె గుభేలుమంది రాఘవ రావుకి.

'చేతిలో అయిదు రూపాయలేలేని తనకి అయిదు వేలు ఎలా వస్తాయి?' ఇదేమాట పైకి అన్నాడు.

ప్రకాశరావు "ఏమోరా! మరి నీ ఇష్టం. ఈ ఒక్కసారి ఎలాగో తంటాలు పడితే, నీ ఉద్యోగం నీకొస్తుంది. ఆఫీసు డబ్బు ధారాళంగా ఇంట్లో ఖర్చుపెట్టినప్పుడు. కాలానుగుణంగా ఆఫీసర్లకే ముడుపు కట్టాల్సి వస్తుంది. ఇలాగే"... అని వెళ్ళిపోయాడు.

వెళ్ళేటప్పుడు నాల్గువందలు ఇచ్చి వెళ్ళాడు రాఘవ రావుకి. మనసు చివుక్కుమంది. అయినా ఎవర్నిమటుకు ఏం అనగలడు.

కూతురి పెళ్ళికి పొలం అమ్ముడవక పెళ్ళి ఖర్చులకూ మిగతావాటికి, కొంతవరకు ఆఫీస్ డబ్బు ఖర్చుపెట్టాడు.

పెళ్ళయిన ఇరవైరోజులకే తెనాలి ట్రాన్సఫర్ వచ్చింది. ఎలాగో అలా ఆఫీస్ డబ్బు కట్టాలని శాయిశక్తులా ప్రయత్నించాడు. ఫలితం తాను సస్పెండ్ చేయబడ్డాడు.

ఎలాగో అష్టకష్టాలుపడి, ఆ పొలాన్ని అయినకాడికి అమ్మి, ఆఫీస్ డబ్బు కట్టాడు. కాని సస్పెన్షన్ రద్దు కాలేదు. ఈ లోగా ఎంతమందికి ఎన్ని విధాలో ఖర్చు పెట్టాడు. పని జరుగలేదు.'

పోనీ ఎవర్నయినా అప్పడుగుదామంటే అయిదు రూపాయిలు అప్పు దొరకని పరిస్థితి వచ్చేసింది. అయిన వారందరిచేత దూషణ తిరస్కారాలు పొందుతున్న తనకు అసలు మంచిరోజులు వస్తాయా అనిపిస్తోంది.

మొన్నటికి మొన్న తన అక్క తనని ఎంత అవమానించిందో. తల్చుకుంటే మనసు దహించుకు పోతోంది.

వియ్యాలవారు వస్తున్నామని ఉత్తరం రాశారు. తెల్లవారితే వారు దిగుతారు. కూరలు కొనడానికయినా డబ్బులేదు. అన్నిచోట్లా ప్రయత్నించి, చివరికి తన ఒక్కగానొక్క అక్కదగ్గరికి గంపెడాశతో వెళ్ళాడు.

అంత క్రితం తనకి ఒక రెండువేలు వడ్డీకే ఇచ్చింది. అలాగే వందో, రెండొందలో, ఇస్తుందేమో! అన్న ఆశతో అడితే. ఏమయిందీ తను ఇంకా చెప్పడం పూర్తికాకుం డానే, వలవలా ఏడ్చేసి, చేతులెత్తి దణ్ణం పెట్టేస్తూ...

"నన్నసలు డబ్బు అడగకురా నీ గోల భరించలేక



బెల్లం

"నేను మా అబ్బాయిని పంపి ఒక కిలో బెల్లం ఇమ్మంటే, నువ్వు అర కిలో పంపించావేం?"

"నేను ఖచ్చితంగానే ఇచ్చానమ్మా! మీ అబ్బాయిని ఓసారి తూకం వేస్తే తేలిగ్గా తెల్సిపోతుంది. ఆ అరకిలో ఏమైందీనూ!"

-కె.రాధా(మల్లారం)
ముం॥మలహార్-505 184
కరీంనగర్ - జిల్లా.

పోతున్నాను." అని పెద్ద పెద్దగా అరుస్తూ రొండిన ఉన్న డబ్బులగొట్టం తీసి, అందులో ఉన్న అనేక నోట్లలో నుండి ఒక ఇరవైనోటు తన ముందుకి విసిరింది.

తను నిర్విణ్ణుడైపోయాడు. తనమేనల్లుళ్ళు మేనగోడలు బావగారి కళ్ళలో, చులకన, జాలి, కలగలసిన చూపులు గుండెల్లో నాటుకుపోయాయి.

పౌరుషానికి పోయి వచ్చేద్దామంటే, ఇట్లో ఇబ్బంది. అందుకే తలవంచుకుని ఆ నోటు తీసుకొని వచ్చాడతను.

"నారాయణుడు (ధనం యశస్సు) దూరమయితే, నరుడుకూడా దూరమవుతా"డని ఆ వ్యక్తికి తన విషయం లో అది అక్షరాలా నిజమయింది.


ఇలాగే ఇంటా బైటా ఎన్నో విపత్కర పరిస్థితులకు తల ఒగ్గి గత ఎనిమిది నెలలుగా పీడిస్తోన్న ఈ దారిద్ర్య బాధనుండి విముక్తి పొందాలి. ఎలా... ఎలా... అని అనుకుంటూంటే సావిత్రి ఎప్పుడు వచ్చిందో.

"ఏమండీ" అని పిల్చింది. ఆ పిలుపులో ఏ భావంలేదు.

"ఏమిటా?" అని చూసిన తన వైపు మూసి ఉన్న గుప్పిట ను తెరుస్తూ తన ముందు చేయిచాస్తూ" ఇవి అమ్మేయండి. ఆ అయిదువేలు వస్తాయి." అంది ఎంతో మామూలుగా.

ఆమె చేతిలో పుస్తెలగొలుసు, మంగళ సూత్రాలు తన గుండెల్లో గునపాలు దింపిన అనుభూతి కల్గింది. నోట మాట రానంత ఉద్వేగంతో ఆమె చేతులను తన మొహానికి కప్పుకొన్నాడు.

"ఏమండీ బాధపడకండి! మన కంతా మంచే జరుగుతుంది. మీ రెక్కలు చల్లగా ఉంటే మీరే సంపాదిస్తారు. ఏదో ఆవేశంలో అంటానుగాని నాకు మాత్రం




కె.భగవాన్ రెడ్డి, కార్టూనిస్ట్, మార్టేరు - 534 122, పశ్చిమ గోదావరి - జిల్లా.

మీసంగతి తెలీదా! లేవండి వెళ్ళి ఆపనులు చూడండి." అని ఎంతో ధైర్యం చెప్పిన భార్యని చూస్తూ ఎంతో గర్వంగా ఫీలయ్యాడు.

ఆ క్షణంలో "కార్యేషు దాసి కరణేషు మంత్రి భోజ్యేషుమాత శయనేషు రంభా క్షమయాధరిత్రి!" అన్నట్లు తనకి ఇంత అనుకూలవతి అయిన భార్య దొరకడం తన అదృష్టంగా ఉప్పొంగిపోయి...

"నా ఉద్యోగం నాకు రానీ సావిత్రీ! నీ బంగారమంతా నీకు అమర్చుతాను" అని కొంత ధైర్యంతో చకచకా తయారయి రోడ్డున పడ్డాడు ఆ రోజు.

జగన్నాథాన్ని ట్రెయిన్ ఎక్కించాక వాడిని తిట్టలేదు. వాడింత 'జలగ' లాంటి మనిషి అని అసలు అనుకోలేదు. మూడు వేలు చెక్ ఇస్తే దర్జాగా తీసుకొన్నాడు"

ఫర్వాలేదులే!" అనుకున్నాడు.

కాని, ఆ పైన వాడి హోటల్ రూమ్‌రెంట్, సిగరెట్స్, కాఫీలు, టీలు, స్కాచ్ విస్కీలు, ఫ్రైడ్ కాజూనట్, అన్నీ తనఖర్చే.

ఊరినిండా వాడికి చుట్టాలేనంటూ ఎక్కడెక్కడికో వెడదామని టాక్సీ తెప్పించాడు. వెళ్ళిన ప్రతీ ఇంట్లో స్వీట్ పాకెట్స్ కిలో ప్యాకెట్స్ తనచేతే కొనిపించాడు దరిద్రుడు.


టైమ్ పాస్ అవడంలేదని వంకపెట్టి, ఓ గంట 'కార్డ్స్' ఆడించాడు.

ఎనభై రూపాయల స్టేక్‌తో ఆడిన ఆ ఆటలో వాడు నాలుగు అయిదు రాంగ్‌షోస్‌చూపించినా, ప్రకాశరావు హెచ్చరిక వలన తాను నోరు ఎత్తకుండా వెర్రి వెధవలా డబ్బులిచ్చాడు.

## హాలీవుడ్‌లో నానా

'క్రాంతివీర్' హిందీ చిత్రంలో నటనకుగాను జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడుగా అవార్డు గెల్చుకున్న నానా పటేకర్ త్వరలో అంతర్జాతీయ నటుడు కాబోతున్నాడు. ఓ హాలీవుడ్ చిత్రంలో నటించే అవకాశం నానా పటేకర్‌ని వెతుక్కుంటూ వచ్చింది. ఈ ఇంగ్లీష్ చిత్రంలో నటించడం వల్ల నానాకి అంతర్జాతీయంగా గుర్తింపు లభించడమే కాదు, భారీ 'మొత్తం' పారితోషికంగా లభించబోతోంది. కంగ్రాట్స్ నానా!

-మౌర్య



"ఒకరోజు రాజులా, మగపెళ్ళి వారిలా తననెత్తి మీద ఎక్కిన ఈ 'శని'గాడిని సంతృప్తిపరచాలంటే మాటలా?"

వీడికి యండమూరి, మల్లాది నవల్సంటే ఇష్టమట లేటెస్ట్‌గా వచ్చిన నవల్లు ఓ నాలుగు కొనివ్వమని ట్రెయిన్‌లోచదువుతాను అని ఆర్డరేసాడు.

దరిద్రుడు బైటవాళ్ళ సొమ్ముతో ఎన్ని దర్జాలు ఒలకపోయాలో అన్నీ తెలుసు వీడికి.

కచ్చగా తిట్టుకొని ఓ నాల్గు నవలలు కొనిచ్చేసరికి కళ్ళు తిరిగినంత పనయింది.

'వీడి సాహిత్యాభిలాష మండా! వీడి కొచ్చిన చదువు మర్చిపోనూ!' అని ఎన్నో శాపనార్థాలు పెట్టాడు.

ఒక్కటేమిటి?

ఎన్ని రకాలుగా ఆర్పాలో అన్ని రకాలు గా ఆర్పినా, వాడికానందం కలగలేదు.

ఏ క్షణానికి ఏ గొంతెమ్మ కోరికలు కోరతాడో అని హడలిపోతూ అడిగిన వాటినన్నిటినీ సమకూర్చాడతను.

వాడిని ట్రెయిన్ ఎక్కించే సమయానికి వాడికేం దుర్బుద్ధి పుట్టిందో, తన జేబులో మిగిలిన ఆఖరి అయిదు కాయితాన్ని తటాలున లాగి...

"ఇక్కడే ఉండవోయ్ రాఘవ రావు" అని ప్రక్కనే ఉన్న పాన్‌షాపు వైపు అడుగులేసిన జగన్నాథాన్ని చూసి నివ్వెరపోయాడు రాఘవరావు.

మరో అయిదు నిముషాల్లో తనవైపు వచ్చి తనచేతిలో ఒక పాన్ ఒక లాటరీ టిక్కెట్టు పెట్టి "ఛేంజ్ లేదన్నాడోయ్ ఈ షాపులవాళ్ళు అంతే!" అని చెప్పి...

"సరే మీరింక ఉండండి, మీ పని అయిపోయిందను కోండి. వారం రోజులకల్లా మీసీట్లో మీరుంటారు." అని చెప్పి కంపార్టుమెంటులో దూరిపోయాడు జగన్నాథం.


తనకి నవ్వాలో ఏడవాలో తెలీని పరిస్థితి అయిపోయింది. ఎందుకయినా ఉంటాయని తాను ఆరువేలు దగ్గరుంచుకుంటే ఒక్కనయాపైసా కూడా మిగలకుండా ఖర్చు పెట్టించిన ఆ జగన్నాథంగాడిని ఎన్నో శాపాలు పెట్టుకొంటూ కాలినడకన ఇల్లు చేరాడు తాను.

అన్నట్లుగానే పది రోజులకల్లా తాను డ్యూటీలో జాయినయి పోయాడు.

మరో వారం తిరక్కుండా జగన్నాథం పాన్‌తోపాటు సమర్పించిన లాటరీ టిక్కెట్టుకి ఫస్ట్ ప్రైజ్ పది లక్షలు రావటం, మరో రెండు రోజులకే లంచం తీసుకొంటూ పట్టుబడ్డ జగన్నాథం సస్పెండ య్యాడన్న వార్త చదివి ఇలా జరగటం యాదృచ్ఛికమో! భగవన్నిర్ణయమో తెలీక అబ్బుర పడ్డాడు తను.

తాను బొమ్మా - జగన్నాథం బొరుసుగా మార్చిన భగవంతుడి లీలలు అర్థం కాలేదు రాఘవరావుకి.

సిహెచ్. కామేశ్వరి,
C/o బి.కె. విశ్వేశ్వరరావు,
హెచ్‌నం. 18 - 34, ఎమ్.ఇ.ఎస్.కాలనీ,
సికింద్రాబాద్ - 500 015.




పత్తేపల్లి రమేష్, సన్నాఫ్:యాదగిరి, ఇ.నెం.1-110, గ్రా:టంగుటూరు, మం:ఆలేరు, జిల్లా:నల్గొండ-508 101.